విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

వైఎస్సార్ విగ్రహం తొలగింపు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇప్పటం గ్రామంలో వైఎస్సార్ విగ్రహన్ని అధికారులు సోమవారం క్రేన్ సాయంతో విగ్రహం అక్కడ నుంచి తీసి వేరో చోటికి తరలించారు. ఇటీవల రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటం గ్రామంలో అధికారులు ఇళ్లను కూలగొట్టారు. గాంధీ, నెహ్రూ వంటి మహానుభావుల విగ్రహాలు తొలగించారు. ఇటీవల ఇళ్ల కూల్చివేతపై గ్రామంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పర్యటించారు. గ్రామస్తులను పరామర్శించారు. రోడ్డు మీదకు ఉన్న వైఎస్ విగ్రహం ఎందుకు తొలగించలేదని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. ముళ్ల కంచెల ద్వారా విగ్రహానికి పోలీసు బందోబస్తుపై విమర్శలు వచ్చాయి. సోషల్ మీడియాలోనూ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. ఎట్టకేలకు స్పందించిన అధికారులు సోమవారం వైఎస్ విగ్రహం తొలిగించారు.

79వ రోజుకు అన్న క్యాంటీన్

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు మారుతి ఫౌండేషన్ చైర్మన్, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్‌లో సోమవారం భోజనం ఏర్పాటు చేశారు. తాడేపల్లి నులకపేటలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ సోమవారం 79వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జంగాల సాంబశివరావు మాట్లాడుతూ నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో అనేక మంచి సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, సంజీవని ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు వంటి అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ రాష్ట్ర బీసీల అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్ మాట్లాడుతూ లోకేష్ ఆదేశాల మేరకు జంగాల సాంబశివరావు తన సొంత ఖర్చులతో అన్న క్యాంటీన్‌లో నెలకి ఐదు రోజులు భోజనం అందజేయడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు లీలా కృష్ణ, పెద్ది రాజు, శ్రీను, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓగా సత్యనారాయణ బాధ్యతలు

విశాలాంధ్ర-మంగళగిరి : మండల విద్యాశాఖ అధికారిగా జి.సత్యనారాయణ సోమవారం బదిలీపై వచ్చి బాధ్యతలు చేప ట్టారు. గతంలో ఆయన ప్రకాశం జిల్లా దర్శిలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం మంగళగిరి ఎంఈ ఓగా తొలి పోస్టింగ్ లభించడం విశేషం. ఆయనకు పలువురు కలిసి పూలబొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మీడియాతో మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలో తనిఖీ నిర్వహించి గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

ఆచార్య ఎన్జీ రంగాకు నివాళి

విశాలాంధ్ర-పొన్నూరు : రైతు బాంధవుడు, స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ వాది, పార్లమెంట్ సభ్యుడు, రైతు నాయకుడు, రైతాంగ ఉద్యమపితగా పిలవబడే ఆచార్య గోగినేని రంగనాయకులు జయంతి సందర్భంగా పొన్నూరు పట్టణంలోని జీబీసీ రోడ్డు వద్ద ఉన్న ఎన్జీ రంగ భారతీ దేవి స్ఫూర్తి నిలయం వద్ద జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, అప్పారావు, సూర్య, చందు, తన్నీరు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక సమారాధన

విశాలాంధ్ర-గుంటూరు : నగరంలోని హిందూ ఫార్మసీ కళాశాలలో కార్తీక మాసం సందర్భంగా బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక సమారాధన అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, కార్తీక దామోదర పూజ, విష్ణు సహస్రనామ పారాయణ, లలితా పారాయణ పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పిల్లలకు, స్త్రీ పురుషులకు వివిధ రకాలైన ఆటల, పాటల పోటీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.లక్ష్మీపతి, కొప్పర్తి సీతా రమేష్, ఆదిరాజు శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ అనేక మంది బ్రాహ్మణుల సహకారంతో బ్రాడీపేటలో సేవా సమితి ఐదంతస్తుల భవన సముదాయాన్ని నిర్మించగలుగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సేవాసమితికి రూ.25 లక్షల భూరి విరాళం అందించిన యనమండ్ర వెంకట సుబ్రహ్మణ్యంకు ప్రత్యేక సత్కారం చేశారు. అదేవిధంగా సంగీతం, జ్యోతిష్యం, వేదం, వాద్య సంగీతం, సంగీత శిక్షణ లాంటి అనేక ప్రత్యేకమైన పరిణితి చెందిన కళాకారులకు పురస్కారములు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదండ రామారావు, సంజీవరావు, బాలకృష్ణ, నాగరాజు, సంబరాజు రవికుమార్, తుళ్లూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ సోషలిస్టు విప్లవ వార్షికోత్సవం

విశాలాంధ్ర-దాచేపల్లి : స్థానిక కమ్యూనిస్టు కార్యాలయంలో అక్టోబర్ సోషలిస్ట్ విప్లవ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ నాయకత్వంలో సోషలిస్టు విప్లవం రష్యాలో విజయం సాధించారని అన్నారు. దాని ప్రభావం భారతదేశం మీద కూడా పడి అనేకమంది కమ్యూనిస్టు నాయకులు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. గురజాల నియోజకవర్గ ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, కొమెర వెంకటరావు, గాలిసా, పిచ్చయ్య, మహమ్మద్ జానీ, సైదులు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సముద్ర స్నానాలకు ఏర్పాట్లు ముమ్మరం



విశాలాంధ్ర - నిజాంపట్నం : కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికార సిబ్బందితో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి, తహశీల్దార్ ఎం.శిరీష అన్నారు. సోమవారం నిజాంపట్నం హార్బర్, దిండి పరిశావారిపాలెం సముద్ర తీరాలను వారు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి అధికార సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిజాంపట్నం హార్బర్, దిండి పరిశావారిపాలెం సముద్ర తీరాలకు స్నానాలు ఆచరించడానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అధికార సిబ్బంది భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేయాలన్నారు. భక్తులు లోతు ప్రదేశాలకు వెళ్లనీయకుండా అప్రమత్తం చేస్తున్నట్లు ఎస్ఐవో పి.సాయి సందీప్ తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు అడవులదీవి ఎస్ఐ ఎస్.రమేష్ తెలిపారు. దిండి సర్పంచ్ రాంబాబు, అధికార సిబ్బంది ఉన్నారు.

ప్రపంచ స్వరూప స్వభావాన్ని మార్చిన అక్టోబర్ సోషలిస్టు విప్లవం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల

విశాలాంధ్ర-గుంటూరు : కామ్రేడ్ వి.ఐ.లెనిన్ ఆధ్వర్యంలో విప్లవం ద్వారా నూతన సోషలిస్టు వ్యవస్థను స్థాపించారని, ఈ విప్లవం ప్రపంచ స్వరూప స్వభావాన్ని మార్చివేసిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నారు. సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని వీఎస్‌కే హాలులో 'నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో అక్టోబర్ మహా విప్లవం ఆవశ్యకత' అనే అంశంపై సోమవారం సదస్సు జరిగింది. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జంగాల మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో గుబులు పుట్టించి దేశంతో పాటు చాలా దేశాల్లో విముక్తి ఉద్యమాలకు, స్వాతంత్ర్యోద్యమాలకు అక్టోబర్ సోషలిస్టు విప్లవం ఉత్తేజాన్ని ఇచ్చిందని అన్నారు. దేశం స్వావలంబన దిశగా ప్రయాణించడానికి అనేక విధాలుగా సోవియట్ సోషలిస్టు విప్లవం ఆదుకుందని తెలిపారు. చాలా దేశాల్లో దేశభక్తియుత శక్తులకు ప్రేరణగా సోషలిస్టు విప్లవం నిలిచిందని వివరించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలకు పాలక ప్రభుత్వాలు ఊడిగం చేస్తున్నాయని, పెట్టుబడిదారీ విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలు, దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్న ఈ స్థితిలో సోషలిజమే సమస్యలకు సరైన పరిష్కారమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, చల్లా మరియదాస్, సీహెచ్ విజయ్ కుమార్ పాల్గొనగా, సీనియర్ నాయకులు నూతల పాటి వెంకటేశ్వర్లు ప్రసంగించి సదస్సును ముగించారు.

మెటల్, గ్రావెల్ లారీల సీజ్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్, మెటల్‌ను తరలిస్తున్న నాలుగు టిప్పర్ హెవీ లారీలను సీజ్ చేసినట్లు మైనింగ్ విజిలెన్స్ అధికారి కొండారెడ్డి సోమవారం తెలిపారు. సమాచారం తెలుసుకున్న మైనింగ్ విజిలెన్స్ అధికారులు ఫిరంగిపురంలో తనిఖీలు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ లోడు లారీ ఒకటి, మెటల్ లోడుతో వెళ్తున్న మూడు లారీలకు ప్రభుత్వ అనుమతి పత్రాలు లేని కారణంగా సీజ్ చేసి పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు మైనింగ్ విజిలెన్స్ అధికారి తెలిపారు. దీంతో అక్రమంగా గ్రావెల్, మెటల్ తరలిస్తున్న వ్యక్తులు ఉలిక్కిపడ్డారు.

అధికారులపై ప్రజల ఆగ్రహం..

మండలంలో సంవత్సరాలు తరబడి అక్రమంగా గ్రావెల్, మెటల్ తరలిస్తున్నా అధికారులు పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో జోగుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండేళ్లుగా ఫిరంగిపురం క్వారీల నుంచి రాత్రి, పగలు సామర్థ్యానికి మించి గ్రావెల్, మెటల్ తరలిస్తూ ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారని చర్చించుకుంటున్నారు. ప్రసిద్ధి చెందిన పుణ్య క్షేత్రమైన ఫిరంగిపురం కార్మెల్‌మాత కొండను కొల్లగొట్టేస్తున్నా చర్యలు తీసుకోకుండా అధికారులు చూచి చూడనట్లుగా ఉన్నారని ఫిరంగిపురం ప్రజలు మండిపడుతున్నారు. బ్లాస్టింగ్ ప్రకంపనలకు ఫిరంగిపురం కొండకు సమీపంలో ఉన్న చుట్టు ప్రక్కల నివాస ప్రజలు తమ గృహాలు దద్దరిల్లి బీటలు వారుతున్నాయని, పేలుళ్లతో బెంబేలెత్తుతున్నామని ప్రజలు వాపోతు న్నారు. రాత్రి సమయంలో మెటల్ తరలిస్తున్న లారీల శబ్దాలకు నిద్రలేదని సమస్యలను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకో లేదని వాపోతున్నారు. గ్రావెల్, మెటల్ తవ్వకాలపై తనిఖీలు చేయాల్సిన అధికారులు జాడ లేకపోవ డంతో ఫిరంగిపురం ఆస్తులకు గండిపడుతుందని మరికొందరు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నగరపాలక సంస్థ 'స్పందన'కు 38 ఫిర్యాదులు

విశాలాంధ్ర-గుంటూరు : నగరపాలక సంస్థలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 38 ఫిర్యాదులు అందాయని అదనపు కమిషనర్ పి.రోజా తెలిపారు. వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 12, ఇంజనీరింగ్ విభాగం 10, ప్రజారోగ్య విభాగం 9, ఉపా సెల్ 1 ఫిర్యాదులు ఉన్నట్లు వివరించారు. నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ సోమవారం కమిషనర్ ఛాంబర్‌లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా సమగ్రంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఎటువంటి అలసత్వం వహించవద్దని, నిర్దేశిత గడువులోగా ఫిర్యాదులు, అర్జీలు పరిష్కరించాల్సిన బాధ్యత విభాగాధిపతిదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ బి.శ్రీనివాసరావు, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, సీఎంఓహెచ్ డాక్టర్ విజయ లక్ష్మి, ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకులు కామినేని భాస్కర్ రావు కన్నుమూత

విశాలాంధ్ర-దుగ్గిరాల : మంగళగిరి నియోజకవర్గ సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కామినేని భాస్కరరావు(94) సోమవారం తుమ్మపూడి గ్రామంలో తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ భాస్కరరావు మృతదేహంపై పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాస్కర్ రావు గత 70 సంవత్సరాల నుంచి పార్టీలో జండా మోస్తూ అలుపెరుగని పోరాటాలు చేశారని, ప్రతి విషయంలో నాయకుడై నడిపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శులు కంచర్ల కాశయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, తుమ్మపూడి గ్రామ కార్యదర్శి షేక్ కరిముల్లా, నాయకులు యార్లగడ్డ శివయ్య, జవ్వాది సాంబశివరావు, షేక్ జాన్ సైదా తదితరులు నివాళులర్పించారు.

సీపీఐ నియోజకవర్గ సమావేశంలో జంగాల

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ మేడా హనుమంతరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్, మండల కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు, సహాయ కార్యదర్శి అమరలింగేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి దీక్షను విజయవంతం చేయాలి: మాల్యాద్రి



విశాలాంధ్ర-గుంటూరు : అమరావతినే రాష్ట్ర ఏకైక రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న కలెక్టర్ వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చేయతలపెట్టిన దీక్షలో గుంటూరు నగరంలోని పార్టీ శ్రేణులు, అమరావతి రాజధానిని కాంక్షించే ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి తెలిపారు. స్థానిక సంద్ర రాజేశ్వరరావు నగర్ కార్యదర్శుల సమావేశం సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ సీఆర్‌డీఏ చట్ట సవరణ ఉపసంహరించుకోవాలని, రాజధానిలో ఇళ్ల స్థలాల పేరిట ముఖ్యమంత్రి చేస్తున్న అమరావతి రాజధాని విచ్ఛిన్నకర వైఖరి విడనాడాలని తదితర అంశాలపై ఈ దీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు దేవనాయక్, విజయ్, సుభాష్ చంద్రబోస్, హుస్సేన్ బి, ముత్తుజ తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో హామీలు అమలు చేస్తున్నాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తెనాలి : ఎన్నికల హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నుంచి ఎమ్మెల్యేగా తన వరకు వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ కుమార్ అన్నారు. ఇళ్ల నిర్మాణాలపై మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అధికారులు, ఇళ్ళ నిర్మాణాల కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వలేని విధంగా వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్క తెనాలిలోనే 27వేల మందికి నివేశన స్థలాలు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. పేదలకు స్థలాలు ఇచ్చిన జగనన్న కాలనీల్లో వచ్చే ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో ఇళ్లను నిర్మించేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. ఇప్పటికే పెదరావూరులో 80శాతం గృహాలకు స్లాబులు వేశారని, పూర్తయిన కొన్ని ఇళ్లల్లో లబ్దిదారులు నివాసం ఉంటున్నారని ఆయన తెలిపారు. వార్డుల వారీగా లబ్దిదారులతో కూడా వచ్చే వారం సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం 840మందికి ఇచ్చే టిడ్కో ఇళ్లను అయిదేళ్లలో నిర్మించారని తెలిపారు. తాను కేవలం మూడేళ్లల్లో 27వేల మందికి నివేశన స్థలాలు ఇచ్చి, వాటిని పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, హౌసింగ్ ఈఈ భాస్కరరావు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇప్పడైనా కాల్వలు శుభ్రం చేయాలి..

విశాలాంధ్ర-తెనాలి : వరికోతలకు సిద్ధమవుతున్న తరుణంలోనైనా పంట కాల్వలు, మురుగు కాల్వల్లో గల తూటాకు, వగైరాలను తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అధికారులను కోరారు. సోమవారం అంగలకుదురు, గుడివాడ, కంచర్లపాలెం, తేలప్రోలు గ్రామాల్లో రైతు సంఘం ప్రతినిధి బృందం మురుగు, పంట కాల్వలను పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 15-20 రోజుల్లో వరి కోతలు రానున్నాయని, విత్తనాలు చల్లేందుకు భూమి సిద్ధం చేసే క్రమంలో చేలల్లో నీరు బయటకు వెళ్లే పరిస్థితి కనబడటం లేదన్నారు. దుగ్గిరాల, తెనాలి మండలాల్లో ప్రవహించే డిఆర్‌బిసి, నందివెలుగు, కంచర్లపాలెం, తేలప్రోలు, మీదుగా బుర్రిపాలెం వెళ్లే పంట కాల్వలు తూటాకు, గుర్రపు డెక్కతో పూడుకు పోయాయని రైతులు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో మందులు పిచికారి చేయించాలని గాని, పూర్తిగా తొలగించకపోవడం వలన చేల్లో నీరు ఎగదన్ని పంట నష్టం జరిగే అవకాశం ఉందని కోపల్లె రైతు యర్రంనేని సాంబశివరావు, గుడివాడ రైతు కొలకలూరి బాబురావు, తేలప్రోలు మాజీ సర్పంచ్ వేజండ్ల రోశయ్య ఆవేదన వ్యక్తపరిచారు. అధికారులు సమస్య తీవ్రతను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొలకలూరి రాజు, మురికి జోజప్ప, బుస్సా బాబురావు, వి.ఫణి, కోపల్లె రవి కింగ్, కొలకలూరి బాబురావులు పాల్గొన్నారు.

గుండె జబ్బులపై నిర్లక్ష్యం ప్రమాదకరం

విశాలాంధ్ర-గుంటూరు : మధుమేహ బాధితులు గుండె జబ్బు ల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, రక్తంలో షుగర్ శాతాన్ని సాధారణ స్థితిలో ఉంచుకుంటూ ప్రతి సంవత్సరం గుండె పరీక్షలు చేయించుకోవడం మంచిదని గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ కమలాకర్ కొసరాజు అన్నారు. స్థానిక బ్రాడిపేటలోని ఎస్‌హెచ్ఓ భవనంలో ఎస్‌హెచ్ఓ హైపర్‌టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ఆదివారం నిర్వహించిన గుండె జబ్బుల అవగాహన సభ-ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్ సారథ్యం వహించారు. డాక్టర్ కమలాకర్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ దీర్ఘకాలం రక్తంలో అధిక షుగర్ శాతం, రక్త నాళాలలో క్రొవ్వు పదార్థాలు పేరుకుపోవడం తర్వాత అధిక రక్తపోటుకు, క్రమేపీ గుండె పోటుకు దారితీస్తాయన్నారు. ముఖ్యంగా శారీరక వ్యాయామం లేని వారిలో, ధూమపానం, మద్యపానం, గుట్కా నమలడం వంటి దుర్వ్యసనాలు గల వారిలో కుటుంబ చరిత్రలో గుండె జబ్బులు గల వారిలో, స్థూలకాయం గల వారిలో అధిక రక్తపోటు, గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఆహారం గుండె జబ్బులలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రధానంగా వెన్న, వేయించిన ఆహారాలు, తీపి స్నాక్స్, మటన్, రొయ్యలు వంటి రెడ్ మీట్, నిల్వ చేసే అవకాశం ఉన్న ఆహారం, పిజ్జా, పిస్తాలు, జంక్ ఫుడ్స్ తీసుకోవడం మంచిది కాదని అన్నారు. గుండె జబ్బులను నివారించడంలో వెల్లుల్లి, టమాటాలు, దానిమ్మ, బీన్స్, చేపలు, వాల్నట్స్, ఆకుకూరలు దోహదపడతాయని తెలిపారు. ఎస్‌హెచ్ఓ మేనేజర్ పి.నిర్మల రాణి, కమలాకర్ హార్ట్ క్లినిక్ పీఆర్వో ఎన్.శ్రీనివాసరావు, సిబ్బంది ఎస్.జాకబ్ సన్నీ, జి.హర్షవర్ధన్, ఎస్.మౌనిక, ఎన్.శశిరేఖ, పి.తేజ, పి.గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు : జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని హోప్ విన్ హాస్పిటల్, యువ నారీస్ హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గుంటూరు వారితోట 7వ లైనులో ఉన్న హోప్ విన్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం, క్యాన్సర్ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో షుగర్ లెవెల్స్, కొలెస్ట్రాల్, పాప్ స్మియర్ టెస్ట్, క్యాల్షియం, యూరిక్ యాసిడ్, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ ప్రొఫైల్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తాన, సీనియర్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్, సీనియర్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ బషీరుద్దీన్‌లు మాట్లాడుతూ ఆధునిక కాలంలో ముఖ్యంగా మహిళలు క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎటువంటి క్యాన్సర్ లక్షణాలు ఉన్నా డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. ఆలస్యం చేస్తే వ్యాధి తీవ్రంగా మారి ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరించారు. ఫిబ్రవరి 4న అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా కూడా ఉచితంగా హెచ్‌పీవీ వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మంది మహిళలు పాల్గొని పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్టోబరు విప్లవం స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-తెనాలి : అభ్యుదయ వాదులకు, ప్రజలకు అక్టోబరు విప్లవం స్ఫూర్తినిచ్చిందని నూరు సంవత్సరాల క్రితం జరిగిన మహత్తర అక్టోబరు సోషలిస్టు విప్లవంతో సోవియట్ యూనియన్ ప్రపంచ చరిత్ర గతినే మార్చిందని తెనాలి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు వివరించారు. కార్యాలయంలో సిపిఐ పట్టణ, నియోజకవర్గ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అక్టోబరు సోషలిస్టు విప్లవ దినోత్సవ సభ జరిగింది. సభకు సీనియర్ సిపిఐ నాయకులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. సింగారావు తన ప్రసంగంలో సోవియట్ విప్లవం నూతన సమాజానికి నాంది పలికిందన్నారు. దోపిడి నుండి విముక్తి కల్పిస్తూ శ్రామిక, పీడిత ప్రజలలో ఆశను, విశ్వాసాన్ని కలిగించిందని చెప్పారు. అధ్యక్షత వహించిన కృష్ణ మాట్లాడుతూ అక్టోబరు విప్లవం వలన నాడు సోవియట్‌లో పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, అనారోగ్యం, మొదలైనవి అతి తక్కువ వ్యవధిలో నిర్మూలిచారన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగంలో భారీ ప్రగతిని నాడు సాధించుకున్నారని వివరించారు.

పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : పేదలకు నివేశ స్థలాలు ఇవ్వాలని సీపీఐ గురజాల నియోజకవర్గ ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ వెంకటేశ్వరనాయక్‌కు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఎర్రగడ్డ నాములో నివాసం ఉంటున్న పేదలకు వెంటనే ఇంటి పట్టాలు ఇచ్చి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, సీపీఐ దాచేపల్లి మండల నాయకులు కొమెరా వెంకట్రావు, గాలిసా, పిచ్చయ్య, మహమ్మద్ జాని, సైదులు, రంగయ్య, సైదమ్మ, లంక శాంతి, లక్ష్మి పాల్గొన్నారు.

పేదలకు, యాచకులకు రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ : కార్తీక సోమవారం పురస్కరించుకొని సన్నేగంటి హనుమాయమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు ఎల్ఐసి కోటేశ్వరరావు, లక్ష్మీ దంపతులు పట్టణంలోని ఎన్నెస్పీ కాలనీలో గల సాయిబాబా గుడి వద్ద సుమారు 100 మంది పేదలకు అన్నదానం చేసి రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదలు అన్నదానం ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. తల్లి హనుమాయమ్మ పేరుతో సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి బొంకూరు వెంకటేశ్వర్లు, నవీన్ కుమార్, నరసయ్య, మార్గదర్శి సతీష్, ఎన్.వాసు శివరామయ్య పాల్గొన్నారు.

అన్ని విప్లవాలకు అక్టోబర్ విప్లవమే స్ఫూర్తి

విశాలాంధ్ర-చిలకలూరిపేట రూరల్ : అక్టోబర్ విప్లవం విజయవంతమై 105 సంవత్సరాలు గడిచిన సందర్భాన్ని పురస్కరించుకొని వామపక్షాల ఆధ్వర్యంలో తుమ్మలపాలెం అమర వీరుల స్థూపాల వద్ద ఎర్రజెండాలను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. సీపీఐ పతాకాన్ని రావిపాటి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం తుమ్మలపాలెం అమరవీరుల స్తూపాల వద్ద పూలను ఉంచి జోహార్లు అర్పించారు. చిలకలూరిపేట నియోజకవర్గ సీపీఐ ఇంచార్జ్ ఏరియా కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహనరావు పాల్గొని మాట్లాడుతూ రష్యాలో జరిగిన అక్టోబర్ మహా విప్లవమే నాటి నుంచి నేటి వరకు అనేక విప్లవాలకు స్ఫూర్తి అని తెలిపారు. భవిష్యత్తులో వామపక్షాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీపీఎం నాయకులు రాధాకృష్ణ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పలు దేశాలలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకునేందుకు అక్టోబర్ మహా విప్లవమే నాంది అని తెలిపారు. సీపీఐ నాయకులు రావిపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వామపక్షాలు ప్రజలలో మరిన్ని ఉద్యమాలను ఏర్పాటు చేస్తూ ప్రజా సంక్షేమ పాలన దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. నాయకులు పోపూరి సుబ్బారావు, ఎన్.కాళిదాసు, పేలూరి రామారావు, నాయుడు శివకుమార్, షేక్ ఖాదర్ వలీ, కారుచోల రోశయ్య, బొంతా భగత్ సింగ్ పాల్గొన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE::GUNTUR

I.P. No. 91 / 2022

Between:-
Siripurapu Venkatesh Kumar@Bujji,S/o.Siva Prasad, R/o.C/o.Golla Somulu,Door No.12-11-564, Rami Reddy Thota, 2nd Line, Guntur. ...Petitioner
and
1)Pittala Raghava Rao,S/o.Not known, R/o.Door No. 15-11-125,Raghava Nagar, Pipe Line Road, R.T.C. Colony, 1st line, Guntur, 2)Y.Venkateswara Reddy, S/o.Not known,R/o.New Padmalaya Hotel, Opp: Himani Sweets,Market Area,Guntur,3)Koteswara Rao, S/o.Not known, Managing Partner of Rajendra Finance Corporation, 23-5-32, 33 B / 3 ,Ground Floor, Maruthi Complex,Guntur,4)KappalaBadreswara. Rao, S/o.Narasimha Rao, R/o.Shop No.18,Venlock Fish Market.Lalapet,Guntur,5)Shaik Karimulla, S/o. Not known , Sony Enterprises, S.P.P. Road , Ponnuru , Guntur Dist., 6)Yaragani Srinivasa Rao, S/o.Mastan Rao, Yaragani Fancy Stores, Ramireddy Thota, 2nd Line,Guntur.,7)Maddula Srinivasa Rao, S/o.Not known, R/o. Door No.6-2-30-1406, Ward No.16,Old Guntur,Guntur Dist., 8)Bangaru Venkata Lakshmi Swamy,S/o.Not Known,R/o.Door No.52-7-725, Potturivari Thota,5th Line,Guntur,9)Turaka Suri babu, S/o.KoteswaraRao,R/o.Shop No.10, Venlock Fish Market, Lalapet, Guntur,10)Pakeerabad Naga Raju, S/o.Syam Babu, R/o.Door No.78-237, Ward No.22, Srinivasraothota,Guntur,11)J.V.Narayana Reddy, S/o.Not known, R/o.Door No.54-7-1881, Ward No.15, R.T.C.Colony, 3rd Line,Guntur. ...Respondents
పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.నిదాఖలు చేయుగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొనవలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం ది.12-12-2022కి వాయిదావేసినారు. కావున ఆరోజు ఉ॥గం॥10.30 ని॥లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 12-12-2022.

N.V.D. SURESH KUMAR, Advocate for Petitioner, Tenali, Guntur Dist. Cell: 9959596030

CHANGE OF NAME

I, NALLAPNENI SIVARAMAKRISHNA (Old Name), S/o. Nallapaneni Ankamma R/o. Ward No.5, Chamallamudi Village, Vatticherukuru Mandal, Guntur District - 522017, have changed my name to **NALLAPANENI SIVA RAMAKRISHNA.** Hereafter my name is known as **NALLAPANENI SIVA RAMAKRISHNA.**

CHANGE OF NAME

I, NALLAPNENI RATNA PRABHA (Old Name), W/o. NALLAPANENI SIVA RAMAKRISHNA R/o. Ward No.5, Chamallamudi Village, Vatticherukuru Mandal, Guntur District - 522017, have changed my name to **NALLAPANENI RATHNA PRABHA.** Hereafter my name is known as NALLAPANENI RATHNA PRABHA.

UNIVERSAL
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(Affiliated to JNTUK, Kakinada & Approved by AICTE, New Delhi)
Dokiparru(V), Medikondur(M), Guntur Dist, A.P. 522438
Website: www.ucet.edu.in, Email: ucetguntur@gmail.com,
Ph: 0863-2291231, Fax: 0863 - 2291111

SPOT ADMISSIONS ON 10-11-2022
AP- ECET-2022(II Year B. Tech, Lateral Entry)

Applications are invited from the qualified candidates who wish to apply for the following **II B.Tech (Later Entry) CIV, MEC, EEE, ECE, CSE and AI&ML** who have not taken admission so far are required to attend institutional **Spot Admissions (Later Entry)** along with all original certificates **on 10/11/2022 at 10:00 A.M.** in the College office. Admission process is as per the guidelines issued by Convener, **AP-ECET-2022.**

Date: 07-11-2022 sd/ PRINCIPAL

TIRUMALA ENGINEERING COLLEGE
(Approved by A.I.C.T.E NEW DELHI & Affiliated to JNTU, KAKINADA)
ISO 9001:2015 Certified Institution, Accredited by NAAC & NBA
JONNALAGADDA, NARASARAOPET-522601, GUNTUR (DT)
Phone No: 9248752999, 9177979721, 8106814959

SPOT ADMISSIONS FOR ECET -2022

Applications are invited from eligible candidates for admission into the **2nd B.Tech** course under **Category-A seats (Non-Reporting / Dropouts / Unfilled seats)**. Vacancies Courses: **CIV, CSE, CSE-CSM, ECE, EEE, INF, and MEC.** The admissions will be made as per the guidelines issues by the convener, **AP ECET-2022**. Interested and eligible candidates can attend the spot admissions at college office on or before **10-11-2022 11.00 AM**

Dr.Y.V.Narayana, Principal — Sri R.Satya Narayana, Secretary & Correspondent

జిల్లా జట్టుకు గిరిజన పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి.వేణుగోపాలరావు తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన క్రీడాకారుల అభినందన సభలో ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో జరిగిన అండర్ 14, అండర్ 17 విభాగాలలోని ఖోఖో, 200 మీ., 400 మీ., 3 కి.మీ పరుగుపందెం, డిస్కస్ త్రో, షాట్‌పుట్ క్రీడలలో ఎం.రాజశేఖర్, ఆర్.అంజి, కె.ప్రశాంత్, కె.శివ ప్రసాద్, ఆర్.వాగ్యా, ఆర్.ఈశ్వర్ నాయక్, వి.హనుమనాయక్, డి.ఆంజనేయులునాయక్ జె.బాలాజి నాయక్, బి.చరణ్‌నాయక్. బి.నవీన్‌నాయక్, డి.బాలస్వామినాయక్ పతకాలు సాధించారని ఆయన తెలిపారు. క్రీడా పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులు జెఎల్ఎన్ ఫ్రాంక్లిన్, పెచ్‌డబ్లుఓ అనిల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్టీసీ అధికారులకు సన్మానం

విశాలాంధ్ర-నరసరావుపేట : ఇంధన పొదుపులో రాష్ట్రంలో అగ్ర స్థానంలో నిలిచిన నరసరావుపేట ఆర్టీసీ డిపో అధికారులను, సిబ్బందిని ఆర్టీసీ నెల్లూరు జోన్-3 ఈడీ ఆదం సాహెబ్ అభినందిం చారు. నరసరావుపేట ఆర్టీసీ డిపో ఇంధన పొదుపులో రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిన సందర్భంగా సోమవారం ఎంప్లాయిస్ యూని యన్ ఆధ్వర్యంలో అధికారులను సన్మానించారు. 2020-21కు సంబంధించి ఇంధన పొదుపులో రాష్ట్రంలో ఆరు ఆర్టీసీ డిపోలు అగ్రస్థానంలో నిలవగా, వీటిలో పేట డిపో ఉండటం అభినందనీయమని ఆదం సాహెబ్ అన్నారు. అధికారుల అండదండలతో ఉద్యోగులు నిరంతరం కృషిచేసి డిపోకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా రవాణా శాఖ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ సీఎండీ నార్ర శ్రీనివాసరావు, జిల్లా డీటీసీ ఓ.శ్రీనివాసరావు, గుంటూరు డిపో మేనేజర్ అబ్దుల్ సలాం, గ్యారేజ్ ఇంచార్జ్ కృష్ణారెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎంకే రావు, కోటేశ్వరరావు, ఆసిఫ్, శ్రీనివాస్, జానీ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో పూరి గుడిసె దగ్ధం

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల పరిధిలోని హనుమాపురం తండా గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో జల్లా ఈదెయ్య పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. నిత్యావసర వస్తువులతో పాటు ఇతర సామాన్లు పూర్తిగా ఆహుతయ్యాయి. విషయం తెలుసుకున్న మాచర్ల శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి స్పందించి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని వెంటనే బాధిత కుటుంబానికి అందజేశారు. బాధితులను మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, చింత ఆదినారాయణ, సబ్బసాని కోటిరెడ్డిలు పరామర్శించి నిత్యావసర వస్తువులు అందించారు.

వైద్యశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-విజయపురిపుత్ : ప్రతి వ్యక్తి చట్టం, న్యాయవ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ సర్వీసెస్ అధ్యక్షులు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ మధుబాబు అన్నారు. సోమవారం మండలంలోని తాళ్లపల్లి ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన పౌరుల హక్కులను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. చిన్నపాటి వివాదాలకు నొకరు కేసులు పెట్టుకొని అమూల్యమైన సమయాన్ని వృధా చేసుకోకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ లోక్ అదాలత్ వేదికను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల, గ్రామాలలో గర్భస్థ శిశువుల సంరక్షణ వంటి అంశాలపై బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శివలీల, డాక్టర్ చార్లెస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ఆదర్శంగా పనిచేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు ఇతర జిల్లాలకు ఆదర్శంగా ఉండే విధంగా ప్రతి అధికారి పనిచేయాలని కలెక్టర్ శివ శంకర్ లోతేటి సూచించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్పందన కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ(స్పందన) కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 175 మంది ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో కలెక్టర్‌కు అందజేశారు. జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి సంభందిత అధికారులకు వాటిని అందజేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, భవన నిర్మాణ కార్మికులు పలు సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అర్జీలను కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాలపాటి బ్యానర్ తొలగింపుపై ఫిర్యాదు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని పాటిబండ్లలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన బ్యానర్‌లను, ఫొటోలను వైసీపీ నాయకులు తొలగించి కట్ చేశారని ఆరోపిస్తూ మండిపడ్డారు. ఈ విషయమై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని మండల టీడీపీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ తెలిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు అల్లరి మూకలు తయారై బ్యానర్లు కట్ చేసి దుశ్చర్యలకు పాల్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాలరావు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, మండల తెలుగు యువత మక్కెన సాగర్, పాటిబండ్ల గ్రామవాసులు తదితరులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు సాగుభూమినివ్వాలి

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల డిప్యూటీ తహశీల్దార్ బ్రహ్మయ్యకు డప్పు కళాకారుల సంఘం నాయకులు, కళాకారులు వినతిపత్రం అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన డప్పు కళాకారులకు సాగుభూమిని మంజూరు చేయాలని కోరారు. మండలంలో డప్పు కళాకారులు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో ఉన్నారని వారికి ప్రభుత్వం ఆర్థిక చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయనతోపాటు డప్పు కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నండూరి పద్మకు నివాళి

విశాలాంధ్ర-అమరావతి : వైకుంఠపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నండూరి రామారావు కోడలు నండూరి పద్మ అనారోగ్యంతో సోమవారం మరణించటంతో స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాటకంలో పావుగా పవన్

విశాలాంధ్ర-బొల్లాపల్లి : చంద్రబాబు ఆడిస్తున్న రాజకీయ నాటకంలో పవన్ కళ్యాణ్ పావుగా మారుతున్నాడని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గడపగడప కార్యక్రమంలో భాగంగా సోమవారం నడిగడ్డ గ్రామ సచివాలయ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక పార్టీ నేతగా తాను ముఖ్యమంత్రి కావాలని కోరుకోవడంలో తప్పులేదు కానీ మరో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయాలని కోరుకోవడం వింతగా ఉందని అపహాస్యం చేశారు. ప్రజలు ఇటువంటి రాజకీయాలను గమనించి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని బ్రహ్మనాయుడు పిలుపునిచ్చారు.

ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని అక్రమ కట్టడాలను పంచాయతీ అధికారులు సోమవారం తొలగింపునకు శ్రీకారం చుట్టారు. ఈ మార్గంలో 10 గ్రామాల ప్రయాణికులు, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుండటంతో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు రోడ్డుకు ఇరు వైపుల 20 అడుగుల వెడల్పు వచ్చేలా ఎక్స్‌వేటర్ సాహయంతో తొలగింపులను చేపట్టారు. ఎంపీటీసీ దేవనబోయిన పోతురాజు, కోఆప్షన్ మెంబర్ దూదేకుల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-నరసరావు పేట : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగియుండాలని నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవేంద్రరెడ్డి అన్నారు. స్థానిక నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామంలోని ప్రసన్న సాయి రామ్ కళ్యాణ మండపంలో సోమవారం మండల న్యాయసేవాధికారసంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. న్యాయవాది రాధిక అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవేంద్రరెడ్డి మాట్లాడుతూ ఆస్తి పంపకాలలో పురుషులతో పాటు స్త్రీలకు సమాన హక్కు ఉందన్నారు. తల్లిదండ్రులు పట్ల వారి పిల్లలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, భార్య భర్త నుంచి నిర్లక్ష్యమునకు గురైనప్పుడు విచారించి భరణం పొందవచ్చునని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహ నాలు నడపాలన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ద్వారా పేద ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తామన్నారు. పలు చట్టాలపై అవగాహన కలిగించారు. న్యాయవాదులు అమూల్య, నాగయ్య, ఏఎస్ఐ భాస్కరరరావు, పారాలీగల్ వలంటీర్లు గోదా రమేష్ కుమార్, గోదా వజ్రబాబు, గోదా సందీప్ కుమార్, నూతక్కి బంగారు బాబు, కాంచన, జోసఫ్, గ్రామ సర్పంచ్ అంజయ్య, ఉప సర్పంచ్ ఎన్.వీరాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలో మక్కెన మల్లిఖార్జునరావు

విశాలాంధ్ర-వినుకొండ : కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం పట్టణ సమీపంలోని లింగాలపాలెం కుంట వద్ద వేంచేసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గుర్తింపు కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని పల్నాడు జిల్లా భవన నిర్మాణ, ఇతర కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజే శారు. భవన నిర్మాణ కార్మికులు కోటప్పకొండ రోడ్డు నుంచి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ, ఇతర కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సిలార్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో గత మూడేళ్లలో ఇసుక కొరత వల్ల పనులు లేక 18 మంది కార్మికులు మృతి చెందారని, కార్మిక శాఖ వద్ద 2019 నుంచి క్లైములు పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం తీసుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను తిరిగి బోర్డుకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం కార్యదర్శి అవ్వరు ప్రసాదరావు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్‌కు చికిత్స

విశాలాంధ్ర-చిలకలూరిపేట రూరల్ : క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించటం ద్వారా. సమర్థవంతంగా చికిత్స అందించవచ్చని రేడియేషన్ అంకాలజిస్టు డాక్టర్ గీతా రుక్మిణి చెప్పారు. ఇన్నర్ వీల్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వా సుపత్రిలో గుంటూరు ఓమేగా ఆసుపత్రి సహకారంతో క్యాన్సర్‌పై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నియంత్రణకు ఎన్నో ఆధునిక పద్ధతులు, చికిత్సా విధానాలు అమలులోకి వచ్చాయని చెప్పారు. క్యాన్సర్ వ్యాధి గురించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ భాగ్యలక్ష్మి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఎన్.రాజ్యలక్ష్మి, కార్యదర్శి నార్నె జయలక్ష్మి, గట్టు సరోజిని తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులో అధికారుల తనిఖీ

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని గుంటుపాలెం గ్రామంలోని రేషన్ దుకాణంపై పౌరసరఫరాల శాఖ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. రేషన్ షాపు నంబర్ 15లో సరుకుల నిల్వలో తేడాలు ఉన్నట్టు గుర్తించారు. ఈ సందర్భంగా సీఎస్ డీటీ లక్ష్మణరావు మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పెర్ఫార్మెన్స్ ఇండికేషన్ కార్యక్రమంలో భాగంగా రేషన్ షాపులను తనిఖీ చేస్తున్నామన్నారు. అందులో బాగంగా తనిఖీలో నిల్వ ఉంచిన 34 కిలోల కందిపప్పు, 24 ప్యాకెట్ల పంచదారను సిజ్ చేసి, 6ఏ కింద కేసు నమోదు చేశామని తెలిపారు. అయన వెంట ఆర్ఐ పేరిసోముల నాసరయ్య, వీఆర్వో కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో స్పందనకు 63 ఫిర్యాదులు

విశాలాంధ్ర-నరసరావు పేట కలెక్టరేట్ : పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమ వారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి బాధితులు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలను విన్నవించి, వినతిపత్రాలు అందజేశారు. స్పందన కార్యక్రమంలో 63 ఫిర్యాదులు అందినట్లు ప్రకటించారు. ఆస్తి వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక వివాదాల విషయంలో ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. సంబంధిత పోలీసు అధికారులు స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఎవరికైనా ఎలాంటి ఆపదలు, సమస్యలు కలిగితే వెంటనే 100కు ఫోన్ చేయాలని లేదా సమీపంలోని పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట డీఎస్పీ విజయ భాస్కర్ రావు, సత్తనపల్లి డీఎస్పీ విజయ్ భాస్కర్ రెడ్డి, దిశ డీఎస్పీ రవిచంద్ర పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు పథకాలు అందించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : అర్హులైన డ్వాక్రా మహిళలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా సీసీలు, వీవో ఏలు విశేష కృషి చేయాలని ఎంపీపీ ముండ్ల మూరి సుహాసిని అనిల్ కుమార్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల లావాదేవీలను వీవోఏలు పారదర్శకంగా నిర్వహించాలని, వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు ఋణాలు లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. మండలానికి రూ.4.38 కోట్లు స్త్రీనిధి రుణాలను లక్ష్యంగా కేటాయించగా రూ.3.52 కోట్లు పూర్తిచేసి జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉండటం శుభపరిణామమన్నారు. సొసైటి చైర్మన్ నాగులపాటి చెన్నయ్య మాట్లాడుతూ ఇటీవల వివిధ సొసైటీలలో డ్వాక్రా రుణాలలో వెలికి చూసిన అక్రమాల నేపథ్యంలో శావల్యాపురం, కారుమంచి సొసైటీలలో డ్వాక్రా రుణాలపై సొసైటీ బ్యాంక్ అధికారులు డ్వాక్రా మహిళలను విచారణ చేశారని, అంతా సక్రమంగా ఉన్నట్లు ధృవీకరించారని తెలిపారు. ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య, వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం, ఏపీఎం వాసుబాబు, స్త్రీనిధి మేనేజర్ రంతు చిన్నబుల్లెయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రాహ్మణ కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక బోసుబొమ్మ సెంటర్‌లో గల సాయిబాబా దేవస్థానంలో నియోజకవర్గ బ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వినుకొండ నియోజకవర్గ బ్రాహ్మణ కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, మహిళలచే అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించబడినది. అనంతరం గాలి రేవతి లక్ష్మీ నృత్య కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన భరతనాట్యం, కూచిపూడి నృత్యం అలరించింది. పట్టణ పురోహితులు యడవల్లి శ్రీనివాస శర్మ కార్తీక వన సమారాధన ప్రాశస్త్యం గురించి తెలియజేశారు. కమిటీ వారు బ్రాహ్మణ ఐక్యత చాటిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

మాలధారణ స్వాములకు అన్నదానం ఏర్పాటు

విశాలాంధ్ర-వినుకొండ : కార్తీక పౌర్ణమి సందర్భంగా వినుకొండ పట్టణంలోని పాత శివాలయంలో మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో మాల ధారణ దీక్ష స్వాములకు సోమవారం అన్నదానం నిర్వహించారు. జీవీ ఆంజనేయులు ఆయన సతీమణి లీలావతి దంపతులు పాల్గొని సద్ది కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల దీక్ష తీసుకున్న స్వాములకు సద్ది ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. స్వాములు భక్తిశ్రద్ధలతో దీక్షను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థుల రక్షణ, భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-దుర్గి : విద్యార్థుల రక్షణ, ఆడపిల్లల భద్రత గురించి కారంపూడి సర్కిల్ సీఐ జయకుమార్ విద్యార్థులకు ఓబులేశునిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అవగహన కల్పించారు. హెచ్ఎం చీరాల సుబ్బరామయ్య, పీఎంసీ చైర్మన్ జలగం నరసింహరావు, మహిళా కానిస్టేబుల్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం: కోన

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండలంలోని బుద్ధాం గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం గత మూడేళ్లల్లో అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు. ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ ప్రతి ఇంటికి నేరుగా ప్రభుత్వ పథకాలు అందించాలని వాలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి పాలన ఇంటి ముందుకు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, ఎంపీటీసీ గొర్ల కమల, ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు, కాగిత బుల్లియ్య, కత్తి కిరణ్, మందపాటి పరమానందకుమార్, నాదేండ్ల భానుప్రసాద్, మార్పు బెనర్జీ, చిక్కాల సాగర్ తదితరులున్నారు.

దివ్యాంగులు వాహనాలకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : మూడు చక్రాల మోటారు వాహనాలకు నవంబర్ 15 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైసీపీ దివ్యాంగుల విభాగం నాయకులు చల్లా రామయ్య తెలిపారు. దివ్యాంగుల జేడీ జి.అర్చనను కలిసి దరఖాస్తు అర్జీలను సోమవారం దివ్యాంగులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వున్న దివ్యాంగులు, చిరువ్యాపారులకు, కాలేజీలలో చదువుకునే దివ్యాంగ విద్యార్థులకు కూడా త్వరలో ఉచితంగా మూడు చక్రాల మోటర్ వాహనాలను ప్రభుత్వం అందించటం హర్షణీయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతి సహకారంతో బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగులకు త్వరలో మూడు చక్రాల మోటర్ వాహనాలను అందజేస్తామని తెలియజేశారు. దివ్యాంగులు షేక్ యూనూస్, కుక్కల సుబ్బారెడ్డి, మరుప్రోలు వెంకట శివసాయి, పఠాన్ షాదావుల్లా, దొడ్డగ మౌలాలి, ఎస్.రవిశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

వెల్లటూరులో సామూహిక లక్ష బిళ్వార్చన

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలోని వెల్లటూరు దేవుడమ్మ దేవస్థానంలో కొలువైయున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానంలో సోమవారం సామూహిక లక్ష బిళ్వార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఊటకాలువ వద్ద గల దేవస్థానంలో స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అన్న సమారాధనలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

సూర్యలంక తీరంలో భక్త జనసందోహం

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్రంలోనే ప్రముఖ సముద్ర తీరంగా ప్రసిద్ధిగాంచిన సూర్యలంక తీరానికి భక్తుల తాకిడి క్రమేపి పెరుగుతుంది. కార్తిక మాసంలో సోమవారానికి విశిష్ట ప్రాధాన్యత ఉండటంతో భక్తులు అధిక సంఖ్యలో స్నానాలు ఆచరించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు పటిష్ఠ భద్రత చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండే గాక హైద్రాబాద్, విజయ వాడ ప్రాంతాల నుంచి పర్యాటకులు, భక్తులు అధిక సంఖ్యలో రావటంతో తీరం జనసంద్రం అయ్యింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో సూర్యలంక రహదారి కోలాహలంగా మారింది. గతంలో యువకులు మరణించిన నేపథ్యంలో సముద్రంలో లోతుకు వెళ్లకుండా పోలీసులు పర్యాటకులను అప్రమత్తం చేశారు. సమీపంలోని జీడిమామిడి తోటల్లో పర్యాటకులు వన భోజనాలు చేశారు.

ఎస్పీ వకుల్ పర్యవేక్షణ

పోలీసుల సూచనలు పాటించాలి

తీరానికి వచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ సుఖప్రదంగా స్నానాలు ఆచరించాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ కోరారు. భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాపట్ల డీఎస్పీ శ్రీనివాసరావు, అర్బన్, రూరల్ సీఐలు కృష్ణయ్య, వేణుగోపాల్‌రెడ్డిల నేతృత్వంలో పోలీసు బందోబస్తు కొనసాగింది.

పట్టణ అభివృద్ధిలో ముందడుగు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : పట్టణ అభివృద్ధిలో భాగంగా గత కొన్ని నెలలుగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో మరో ముందడుగు పడటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుంది. ఇప్పటికే పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఓ కొలిక్కి రాగా బాగా రద్దీగా ఉండే జీబీసీ రోడ్ అభివృద్ధి కోసం రూ.9 కోట్లను ప్రభుత్వం మంజూరు చేయడం, గడియార స్తంభం నుంచి ఆంజనేయస్వామి గుడి వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి కావడంపై పట్టణ ప్రజలు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిని అభినందనలతో ముంచెత్తుతున్నారు. గత సంవత్సర కాలంలో చీరాల రోడ్డు నుంచి రైల్వేస్టేషన్ మీదుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గ్ ఏర్పాటుచేసి భారీ వాహనాల మళ్లింపు చేయడం వలన మెయిన్ సెంటర్లో ట్రాఫిక్ నియంత్రించారు. అలాగే మున్సిపల్

నాడు నేడు పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా తీసుకున్న నాడు నేడు పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ డి.లలితకుమారి అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు నేడు పనులతో ప్రభుత్వ పాఠశాలల తీరుతెన్నులు మారిపోయాయన్నారు. నాడు నేడు ఫేజ్ - 2 పనులకు సంబంధించిన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పెదపులివర్రు, పల్లెకోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు టి.ఉదయ భాస్కరి, ఎంపిడిఓ జి.చంద్రశేఖర్, ఎంఈఓ లాజరు, ఎపిఎం శోభన్ తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక శాస్త్రవేత్తలకు ఘన నివాళి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : ప్రముఖ వైజ్ఞానిక శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను తెలుసుకుని వారి అడుగుజాడల్లో దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.రామకోటేశ్వరరావు అన్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో ప్రముక వైజ్ఞానిక శాస్త్రవేత్తలైన సర్ సివిరామన్, మేడమ్ క్యూరీల జయంతిని పురస్కరించుకుని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి భారతీయ వైజ్ఞానిక నోబుల్ గ్రహీత చంద్రశేఖర వెంకటరామన్ కాంతి, ధ్వని విభాగాలలో పరిశోధనలు చేసి కాంతి విద్యుత్ ఫలితాన్ని కనుగొన్నారన్నారు. రేడియో ధార్మికతపై పరిశోధనలు చేసి అటామిక్ ఫిజిక్స్‌ని ప్రపంచానికి అందించిన తొలి మహిళా నోబుల్ గ్రహీతగా మేడమ్ క్యూరీ చరిత్రకెక్కారని తెలిపారు. మహనీయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మ, మురళీధరరావు, సుబ్బారావు, ఉమామహేశ్వరరావు, బాలకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తూర్పు సత్రం ఆస్తులపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : పట్టణంలో ఉన్న తూర్పు సత్రం ఆస్తులను పరిరక్షించి, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం స్థానిక తూర్పు సత్రమును పరిశీలించారు. అనంతరం దేవదాయ శాఖ ఈవో వెంకటేశ్వరతో ముచ్చటించి సమస్యను పరిష్కార దిశగా నడిపించడం విశేషం. ఈ సందర్భంగా గాదే మాట్లాడుతూ పేరం గరుడ చలం నాయుడు నిరుపేద ప్రజల కోసం 100 ఎకరాల స్థలమును ఉచితంగా దానం చేస్తే దానిని నిరుపేదలకు చెందనివ్వకుండా గుత్తేదారుల గుప్పెట్లో పెట్టడం దుర్మార్గపు చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. జీబీసీ రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా తూర్పు సత్రంలో 1.25 ఎకరాల భూమిని మిల్లర్ కాంట్రాక్టుకు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. మెల్లరు విభాగాలని కూడా కర్మ ఖండాలు చేసే షెడ్లు పక్క షెడ్యూలను మూసివేయడంపై ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఈవో వివరణ కోరగా కర్మ ఖండాలకు ఆటంకముగా లేకుండా ఆ మిల్లర్స్‌ను తొలగిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అరుణాచలం నాయుడు ఆస్తులను దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నియమనిబంధనలతో పటిష్టపరిచినట్లు ఈవో తెలిపారు. జనసేన నాయకులు శివన్నారాయణ, తులసి కుమారి, పాల్గొన్నారు.

తరగతి గదులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-వెల్దుర్తి : కండ్లకుంట పాఠశాల అదనపు తరగతి గదులకు మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి వెంకటరామిరెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.80 లక్షల నిధులతో ఈ తరగతి గదులను నిర్మించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ విద్యకు వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన L.I.C.Housing Finance Ltd. (LICHFL), గుంటూరు వారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది,దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి అయిన య.9-86సెంట్ల భూమిని యస్.ఆర్.కె.టౌన్‌షిప్, గుంటూరు వారు కిలారు అమరేశ్వరి మరియు పోతుల వెంకట రాజేశ్వరరావు గార్ల వద్ద నుండి నాలుగు వేరువేరు విక్రయ దస్తావేజు నెంబర్లు 4721/2021, 6399/2021, 6695/2021 మరియు 669/2022గా యస్.ఆర్.ఓ.కంకిపాడు ద్వారా కొనుగోలుచేసి రిజిష్టర్లు పొందియున్నారు. అట్టి దస్తావేజుల ద్వారా సంక్రమించిన ఆస్తిని యస్.ఆర్.కె.టౌన్‌షిప్ గుంటూరు వారు సదరు ఆస్తిని ప్లాట్లుగా విభజించి "శ్రీ సిటీ భాగ్యనగర్" అను పేరుతో వేయబడిన లే-అవుట్‌నకు సంబంధిత అధికారుల వద్ద నుండి LP.No.13/2022/ 1168/APCRDA/DPMSగా అనుమతి పొంది యున్నారు.అట్టి ఆస్తికి చెందిన లింకు దస్తావేజులలో ద.నెం.1832/1983 యస్.ఆర్.ఓ. కంకిపాడు పోయినదని, దొరకలేదని చెప్పియున్నారు. నాక్షయింటు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిలోని ప్లాట్ల కొనుగోలు దారులకు ఋణం మంజూరు చేయుచున్నందున ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టు జప్తులు వగైరాలు వున్నయెడల 15రోజులలోగా ఈక్రింది అడ్రస్‌నకు వ్రాతపూర్వకంగా తెలియజేయవలెనని, గడువులోపల ఎటువంటి క్లయిములు రానియెడల షెడ్యూలు ఆస్తిని నిష్పేచ్ఛి ఆస్తిగా భావించి ఋణము మంజూరు చేయబడును మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు వగైరాలు నాక్షయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు: కృష్ణా డి., విజయవాడ తూర్పు రి.డి., కంకిపాడు సబ్.డి., కంకిపాడు(మం), ఈడుపుగల్లు గ్రామ పంచాయితీ పరిధియా, ఈడుపుగల్లు గ్రామం తాలూకు సర్వే నెం.21లో య.9.86సెంట్ల భూమిలో "శ్రీ సిటీ భాగ్యనగర్" అను లే-అవుట్ లోని భూమికి **హద్దులు. తూర్పు:** నాదెండ్ల రాధిక వగైరాలకు చెందినభూమి,**దక్షిణం:** పంటకాలువ, **పడమర:**పంట కాలువ,**ఉత్తరం:**పంట కాలువ.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

KALLAM HARANADHAREDDY INSTITUTE OF TECHNOLOGY (AUTONOMOUS)
KHIT
Approved by AICTE, New Delhi. Accredited by NAAC with 'A' Grade.
NH-16, Chowdavaram,GUNTUR-522019, A.P. India.Mobile:9491073337

NOTIFICATION-SPOT ADMISSIONS - ECET-2022

Few vacancies are available in **CE, EEE, ME, ECE, CSE, CSE (AI&ML), CSE (AI&DS) & CSE (DS) & IT**. Interested and eligible candidates may attend Institutional spot admissions for admission into **B.Tech II year Courses (Lateral entry) on 08-11-2022 at 10.00 AM** in the College office along with all original certificates and requisite fee. Spot Admissions process & eligibility are as per guidelines issued by APSCHE. Spot Admissions are subject to the ratification by APSCHE

PRINCIPAL

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, తక్కెళ్లపాడు గ్రామం, డోరు నెం.8-33రు కాపురస్తులు **అత్తోట మల్లేశ్వరరావు** గారి కుమారుడు **అత్తోట అప్పారావు (సెల్ : 8985299329)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ File నెం. **VSP W02685192 and HYDR05269792** ఒరిజినల్‌ను **డి.01-11-2022**న లాడ్జి సెంటర్ లోని నా స్నేహితుడి చెప్పుల షాపు నుండి అరండల్‌పేట 9వ లైనులోని జిరాక్సు షాపు వద్దకు వెళ్లుచుండగా మార్గ మధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

Notice
IN THE COURT OF THE HON'BLE 1st ADDL.SENIOR CIVIL JUDGE :: GUNTUR
I.A.No:262/2021 and I.A.No:263/2021 in I.P.No: 8/ 2020

Between:
Manupati Srinivasa Rao -Petitioner/ R-2
And
Chinta SrinivasaRao (Petitioner) & Others - Respondents
To,
R-2:: Prathipati Anupama, W/o.Venkateswara Rao, R/o.Door No:7-11-178, 4/6th line Kakumanuvari Thota, Guntur.

పై నెంబరు ఐ.పి **8/2020** లోని **I.A.No:262/2021 & I.A.No:263/2021** పిటీషనులలో 2వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు **ది:22-11-2022**కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ.గం. 10-30 ని.లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 22-11-2022

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
లక్కి సుబ్బయ్య, పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: 9347685592